# అదుగో.. ఆయనే..

పులిపాక జగన్నాథరావు

★

ఏమంటున్నారు! శ్రీపురాన్ని వదిలి ఇంత దూరపు ప్రదేశానికి రావాల్సిన అగత్యం ఏమి కలిగింది మాలా అనా! మాటవరుసలో సంగతి వచ్చిందిగనుక చెబుతున్నాను. వచ్చే జన్మాన ఆయన కంఠంలో మాలను వేసేటంతవరకు మీరు నన్ను ఆ పేరున పిలువవద్దు. మీరు నా ఈ మన విని మన్నించాలి. ఆయన ఎవరనా అంటున్నారు? మీది మరీబడాయి అని నే ననను కాని, నిజంచెప్పండి, ఈ ప్రశ్న నన్ను ఏడిపిద్దామని కాదా! మరి ఆయనపేరును అంత ప్రేమనూ, ఆపేక్షనూ నా మనస్సులో ప్రట్టేపెట్టుకుని ఎలా ఉచ్చరిస్తాను? నా ముఖం ఈ తలంపుకే సిగ్గుచే ఎర్రనవుతున్నది. నా ముఖం నాకే ఎంతో ఆకర్షణీయంగానూ, బంగారంగానూ, అత్యంత రమణీయంగానూ కనబడుతూన్నది. సత్యం పలకండి, మీరు ఆయన్ని ఎరుగరూ...ఆయన్నే... ఆయన్నే...పేరును నాచేతనే పలికించాలని చూస్తున్నారా! శ్రీ..ని..అమ్మో, నా స్వరంలో అంత సంగీతం ధ్వనిస్తున్న దేమిటి? మీరు ఊరికే మరి తేరగానా అంత సంగీతాన్ని, ఏ ప్రసిద్ధ గాయకుడు, వాద్యగాడు అందుకోలేని పులకరింపు, ప్రమోదంగల నా ఆయనపేరు ఉచ్చరించాలని కలిగే తలంపుకే ధ్వనించే అంతసంగీతాన్ని వినజూస్తున్నారా! మరి అలా పూజలు ఎన్నడూ లేనిది దేనికి చేస్తున్నాననా అంటున్నారు? ఏమో, మరి నాకు వాటిమీద నమ్మకం ఉన్నది. నా ఈ నోములన్నీ వచ్చేజన్మాన ఆయన్ని భర్తగా బడేయగలందులకే! అవును! అప్పుడు నాకు పవిత్రమైన ఆత్మతోబాటు శరీరంకూడా ఉంటుంది. ఇప్పటిలాగా నా ఆత్మ పవిత్రతతోబాటు అప్పుడూ ఇప్పుడు కలుషితమైన శరీరపు పవిత్రత కూడా ఉంటుంది. అప్పుడే నిర్మలమైన చక్కని ఆయన నా పెదవులను ప్రేమగా ముద్దుకుంటే నన్ను పరవశత్వం ఆవరించేది. మరి నేను చెడిపోయిన బోగందాన్ని కదా, నాకు పాపాన్ని పవిత్రమైన భూమిపై మోపగల తాహతేదీ అని మిమ్మల్ని ఊరికే నవ్వుతాలకడుగుతాను. అంత చక్కని మనిషిని, శరీరం ఎలా చక్కనిదో అలాగే చక్కదనం గల పవిత్రమైన ఆత్మ గల ఆయన్ని, తప్పక ఏదో నా పుణ్యం పండి ఇలా నా మందిరానికీ, నా హృదయమందిరానికీ వచ్చిన ఆయన్ని —ఆయన కలుషితమైన నా శరీరాన్ని స్పృశించరాకటాన్ని వారించక ఊరుకోగలనా? అదే, ఆ సారాంశమే చెబుతాను, ఇదీ కథ:

ఏడాదిక్రితం—ఆనాడు - క్షీరసాగరం ఆయన్ని వెంటపెట్టుకు వచ్చాడు. ఆయనపేరు శ్రీ... ని...వా...స...నీ, వయసు ఇరవైఏళ్ళనీ, చదువుకోసం ఒక్కడూ శ్రీపురం వచ్చాడనీ క్షీరసాగరం చెప్పాడు. అంతకుపూర్వం కొన్నిరోజులక్రితం నేను శ్రీపురంలో చేసిన నాట్యాన్ని చూసినప్పటినుంచీ నేనంటే ఎంతో పిచ్చిగా ఆరాధిస్తున్నాడట! 'బొత్తిగా అమాయకుడిలా కనబడుతున్నాడు. ఎంతో పిరికిగా 'మీ రేమీ అభ్యంతరం చెప్పబోకండి. నా కళ్ళకు వారెంతో గొప్పవారుగా కనిపిస్తున్నారు. ఒక్కసారి చేతులు జోడించి నమస్కరించి వారితో మాట్లాడుతాను' అన్నాడు నాతో వేడనగా. ఇప్పుడు మగవాడంటే నీ కెంత అసహ్యంగా ఉందో తెలియచెప్పినా వినలేదు. ఎంతో ప్రాధేయపడి వచ్చాడు' అన్నాడు క్షీరసాగరం నాతో ఒంటరిగా. అతిధిని ఆహ్వానించినట్లు ఆహ్వానించాను ఆయన్ని. ఆయన్ని చూడగానే ఆ కళ్ళను, పచ్చని నుదుటిని, తెల్లని పలు




కేసరికుటీరం, లిమిటెడ్.,
మద్రాసు, 14.

ఒరిస్సా, నైజాము డొమినియన్లు, ఆంధ్రజిల్లాలు,
తమిళనాడులకు ఏజెంట్లు :—
సీతారామా జనరల్ స్టోర్సు.
బరంపురం-సికంద్రాబాదు-బెజవాడ-మధుర.


వయసును, ముఖంమీద పడుతూన్న ఆ జుట్టును, ముఖ్యంగా ఆయన పెదవుల్ని...ఇవన్నీ ఊహన్నా, నిజానికి నన్నాకర్షించినవి ఇవేమీ కావేమో! ముఖ్యంగా ఆయన అమాయకమైన నిష్కపటమైన చాటు చాటు చూపులు, నా చక్కదనంవైపు తాను చూస్తూ, ఆయన చూస్తున్నాడని నేను అనుకోకుండా ఉండేటందుకు తడుముకునే ఆయన చూపులు నాకు దేనికో పట్టరాని సంతోషాన్ని కలగచేసినై. మరీ ఆయన చిత్రంగా నా వంక చూస్తూ కూచోడమూ, ఆయన చక్కని కాళ్ళు పాదాలు సమీపంగా నా కంటపడటమూ...నాలో నూతనోత్సాహాన్ని కలగచేయటమనే విషయాన్ని అలా అట్టే పెడదాము; దేనికో అప్రయత్నంగాను, ఆశ్చర్యకరంగాను నా కళ్ళల్లో నీళ్లు నిగనిగలాడినై. అవ్వి ఆనందాశ్రువులో, అశ్రుబిందువులో మరి నేనే చెప్పలేను. నేను నా హృదయమే కరిగి కన్నీళ్ళ ద్వారా ఆయన సమక్షాన, ఆయన సమీపాన, ఆయనపాదాలవద్ద బయటపడిందనుకుంటాను.


'మరి మీ పేరు'? అన్నారాయన నవ్వుతూ చిత్రంగా చూస్తూ...ఆయన ఈ ప్రశ్న నవ్వుతాలుకు అడిగారని స్ఫురించినా నాకు నిజానికి కొంచం కష్టం వేసింది. మరీ నా పేరునూ, చక్కదనాన్నీ ఎరుగనివారు కూడా శ్రీపురంలోనే కాదు, ఆ పరిసరప్రదేశాలలోనైనా ఉన్నారనే ముక్క కేవలమూ సత్యదూరమైనది, అదేమీ నమ్మతగిన విషయం కాదనే నా అభిప్రాయం. ఆయన వచ్చి క్షణంలోనే ఆయన పేరును క్షీరసాగరం తెలియచేశాడా!—ఇప్పుడాయన నవ్వులలోని వెన్నెలను చూద్దామని గమ్మత్తుగా ఇలా అన్నాను:—'నా పేరా, నా పేరు శ్రీ...ని...వా ..సు'.

ఆయన నవ్వారు. వాతావరణం అతి ప్రశాంతంగాను, ప్రమోదాన్ని కూర్చేదిగాను ఉన్నది. అప్పుడే సన్నని వర్షపుజల్లు కొట్టి వెలిసింది. నక్షత్రాలు చకచకా బయటికి వస్తున్నై. ఏ వేవో అల్లుకున్న తీగెల అల్లికలు కిందో అంతస్సు కిటికీలో నుంచి మంచివాసనలను విరజిమ్ముతూ ఉన్నై. క్రిందివసారాలోకి క్షీరసాగరం వాయిస్తోన్న వీణాస్వరంలోనుంచి, కామవర్ధని రాగం ఎంతో ఇంపుగా వినవస్తూన్నది. ఒకటి రెండు గంటలనుంచీ దొంగగా ఆయనవలె చీటికీమాటికీ తొంగిచూస్తున్నది వెన్నెల. మొట్టమొదటిసారిగా నే ఆయన

నాతో అంత చనువుగాను ముచ్చటగాను ఎలా మాట్లాడగలిగారు? నేనా చనువును అయిష్టంగా గాక ఎలా అంత ప్రియంగా స్వీకరించగలిగాను? —అన్న విషయం నిజంగా అమిత చిత్రమైనదే! —ఎప్పుడూ నాకు నా పరిసరప్రదేశమంతాను, ఇతర జీవకోట్ల క్షేమాన్ని ఆలోచిస్తే ప్రపంచమంతాను అలాగే నిత్యవసంతంలా ఉండాలనిపించింది. తోటమాలి తోటలో తనకు ప్రియమైన మామిడిచెట్టు నీడలో నిద్రపోతున్నాడు. ఉపకారంచేసి తనమీద నమ్మకం ఉంచిన వాళ్ళకు కృతజ్ఞత కనబర్చాలనే నీతిని మనిషికి బోధించగల కుక్క తోటమాలి ఒడిలో నిద్రిస్తూన్నది. నిద్రాసౌఖ్యం కష్టించి పనిచేసే మనిషికే తెలుస్తుందనుకుంటాను. యజమానురాలను నేను ఆప్యాయంగాను, ప్రేమగాను ఈ పట్టుపరుపుమీద పడుకోబెడతానని నిత్యం ప్రతిరోజూ అంటున్నా, అది ఏనాడూ, ఆ నాటికీ ఈ నాటికీ మరి విన్నటుమే లేదు. తోటమాలి చాలా భూతదయగల మనిషి. అతగాడు కుక్క తలను నిమురుతూ జీవహింసను గురించి ఒక్కటే మాట ఆ నాడు అన్నాడు. 'అనవసరంగా జరిగే జీవహింసకు నేను వ్యతిరేకిని. అంటే మనిషి తన ముఖ్యావసరాలకు జీవహింస చెయ్యవచ్చునుగాని తన భోగలాల సత్వానికి నిండు మూగజీవాలను బలిఇవ్వకూడదని నా అభిప్రాయం.' ఆయనవతె చీటికీ మాటికీ తొంగిచూస్తున్న ఆ వెన్నెల్లో, ఆకాశం కొంచం దూరంగా ఉన్న స్వర్ణమాల నదిలో ఏదో పడవ మెల్లగా పోతున్నది. పగలల్లా కష్టంచేసిన పల్లెవాళ్ళు అలా విశ్రాంతికి చల్లగాలినీ, ఆనందాన్నీ రాత్రిళ్లు దోచేస్తున్నారనుకుంటాను. కడుపుకి తిండీ, ఒంటికి బట్టాలాంటి జీవితావసరాలు ప్రతి మనిషికీ దొరికే సంఘవ్యవస్థ ఉన్నపక్షంలో నేనొక ముక్క ఖచ్చితంగా చెప్పగలను—నాకీ అవసరాలు వెలితి అయ్యే నీచంగా ఆర్థికసమస్యల్ని ఎదుర్కొనటంలో దారితెన్నూ గానక వ్యభిచారాన్ని చేశాను. బ్రతకటంకన్న నా శరీరపు పవిత్రత ముఖ్యం అని తెలీక కాదు. బలహీనమైన మనుష్య ప్రకృతికి చెందినదాన్ని కావటంవల్లనేమో! ఇలా కాకపోతే బ్రతకటంకన్న నా శరీరపు పవిత్రత ముఖ్యం అని తెలిసికూడా నేను చెడిపోయినా బ్రతకటానికి ప్రాముఖ్యతనిస్తానా? దానికనే నేను వచ్చే జన్మానన అగ్నిశిఖలాగా బ్రతికే గుండెనిబ్బరాన్నివ్వమని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఐనా అన్నంలేక చనిపోవాలో లేక ఆత్మహత్య చేసుకోవాలో అన్నంత విషమ పరిస్థితి ఆడవాళ్ళను గురిచేసే ఈ సంఘవ్యవస్థను శపించకుండా ఉండలేను. నేను ఖచ్చితంగా చెప్పగలనన్న ముక్క ఏమిటంటే జీవితంలో కష్టసుఖాల మిమాంసపై నిర్ణయం ఒక మనిషి తత్వంపైనా, పెంపకంపైనా ఆధారపడి ఉంటుందని- పల్లెవాళ్ళ స్వరాలలోనుంచి వచ్చే నాదం క్షీణంగా, ఉద్రేకంలో ఉన్న మనిషికి, అంటే తప్పుపని బలవంతంగా చేయబోయే మనిషికి అంతరాత్మ చేసే ప్రబోధంలాగా ఉంది. చకచకా పడవ నీళ్ళను వెనక్కు తోస్తూ ముందుకు పోతూన్నదనుకుంటాను. ఆయన నవ్వారు. నా స్వరంలో ఏదో సంగీతం సన్నగా సరిగమలను ఆయనకూ ధ్వనించి ఉంటుంది. ఆయన ఇలా అన్నారు:—'ఏమంటారు? ఈ దఫా చెప్పండి మీ పేరు?'


ఆనాడు ఆయన వచ్చి అప్పుడే కొన్నిక్షణాలు గడిచిపోయినై. నా మనస్సు దేనికో కాలచక్రం

— రసజ్ఞుడు —



“బావా, ఆ సోదంతా ఎందుకుగాని, నీకేమైనా తెలిస్తే రెండు ప్రేమకబుర్లు చెప్పగలవా?”

ఓ, అలాగే; నాకు కాజాలు, జిలాబీలు అంటే ఎంత ప్రేమనుకున్నావ్ !!


రత్నం
సబ్బు వాడుటలో క్లుప్తం:
నురుగుతీసి రుద్దుకో — అంతేగాని
సబ్బుతో శరీరంపై ఆరగతియ్యకు.
సబ్బు పెట్టెను పొడిగా వుంచుము.
అతిమృదువైనది!
దీని లావణ్యమైన నురుగు చర్మమునకు చాలా మెత్తదనం యిస్తుంది. పరిశుభ్రంగా చేవి. సిల్కువలె చర్మాన్ని తయారుచేస్తుంది-చర్మం మోటుగా. పాలిపోయినట్టు చెయ్యదు.
మైసూరు
మైసూరు ప్రభుత్వం సరుకు
శాండల్ సోప్
MSK-18-T6

అతివేగంగా పరుగులు తీస్తున్నట్లు దాన్ని ఆ పటానికి తాను వేగిరపడుతున్నట్లు చెప్పసాగింది. అవును, నా ఈ జీవితానికి, జన్మకు అదే శివ రాత్రి !—

నన్నెందుకో సిగ్గు మొదటిసారిగా ఆవరించింది. ఆయన పేరు కూడో దఫా అసలు ఉచ్చరించనే లేకపోయాను... దేనికో బహుశ ఇప్పుడా సంఘటనను తలచుకోని మురిసిపోవటానికేనేమో నేను తిరిగి అంత సిగ్గుతోను తల వంచుకోని ఇలా అన్నాను :—'అవును, అదే, శ్రీ, ని, వా, సే.'

ఆయన ముగ్ధులైపోయారు. 'మా-ల, అవునా?' అన్నారాయన. 'ఊఁ' అన్నాను నేను ప్రేమతోను సిగ్గుతోను కూడిన వెక్కిరింతగా.

'అవునా?' అన్నారాయన తిరిగి చిత్రంగా నా కళ్ళల్లోనుంచి లోతుగా దేన్నో చూస్తున్నట్లుగా చూస్తూ.

ఆయనవంక నేను నా తలను ఎత్తి ఒకే ఒకసారి చూశాను. ఆయన చూపులకు చప్పున తలను క్రిందకు దించుకొన్నాను. నా ముఖం సిగ్గుతో ఎర్రనైంది. 'ఏమిటి?' అన్నాను నేను నేలవైపుగా ఆయన చక్కని పాదాలను చూస్తూ. అక్కడే, ఆ ప్రదేశాన్నే కదూ, నేను కొంచం స్థలాన్ని ఆశిస్తున్నది! అవును, దానికోసమే కదూ నా ఈ పూజలు! దానికోసమే, నేను ఆయన పాదాలను చక్కగా చాలా సేపు చూశానని తృప్తిని అనుభవించటానికేనేమో, నేను వాటినే చూశాను. ఆయన తిరిగి ఇలా అన్నారు. నిజానికి ఆయన పలుకుల్లో చక్కని సంగీతం ఇమిడిఉన్నది.

'మాల, అవునా ?' అన్నారాయన నవ్వుతూ— 'ఊఁ' అన్నాను నేను ఈసారి సమాధానంగా. ఎన్నడూ లేనిది నా మనస్సు ఇలా సిగ్గుపడుతున్నదేమిటి ? ఇలా అయితే నే నింత ధనాన్ని ఎలా రెండు సంవత్సరాలలోనే సంపాదించగలిగాను ? ఎవ్వరినీ నేను మోసం చెయ్యనిమాట నిజమే. ఎవ్వరినీ నేను త్రాగుడికి అలవాటు చెయ్యనిమాట వాస్తవమే. అసలు త్రాగుబోతును చూస్తేనే నాకు చాలా అసహ్యం. కాని నేనీ సిగ్గును ఎప్పుడూ పొందలేదే! ఎన్నడూ నే నిలా తల ఎత్తటానికే సిగ్గుతో శంకించలేదే !—అనుకున్నాను నేను. కాని...

.... మంచి ఊహ ....



నిమిష నిమిషానికీ ఆగుతూ అఖరికి ఒక నిర్జన ప్రదేశంలో గంటులకొద్దీ ఆగిపోయిన రైలులోని ప్రయాణికురాలు : గార్డుగారూ, ఇక్కడ దిగి పువ్వులు కోసుకునేదాకా రైలు వుంటుందా?


గార్డు : అమ్మా, ఇక్కడ పువ్వులేవీ లేవే ?

ఆమె : మరేమీ ఫరవాలేదు. మా తమ్ముడు కొని యిచ్చిన విత్తనాల ప్యాకెట్టు ఒకటి నా దగ్గర వుంది లెండి !!

---

అవును, ఆయన వచ్చారు. నా హృదయాన్ని రెండు చేతులతోనూ అపహరించారు. ఆయన్ని చూడనిదే ఒక్కరోజయినా గడపలేనని చెప్పినట్లు చెప్పిపోయారు. ఇలా ఇక్కడ ఇంత రద్దీయైన బాటపై ఈ భవనంలో దేనికి ఉంటున్నానను కున్నారు ? శ్రీపురాన్ని వదలి ఇంతదూరపు ప్రదేశానికి రావాల్సిన అగత్యం ఏమి కలిగింది మాలా అనా మీ రడుగుతున్నారు ? ఆయన చదువు కోసం ఈ ఊరు వచ్చారు; ఆయన కళాశాలకు పోయే మార్గం ఇదే !—

ఆయన నా సమీపానికి వస్తున్నారు. నాకు దేనికో భయంవేసింది. 'మీకు వివాహం అయిందా ?' అని అడిగాను నేను. ఇలా దేనికి ప్రశ్నించానో మరి నాకే తెలీదు, ఈసారి సిగ్గు నన్నావరించలేదు. అవును, ఆయన వెళ్ళబోయే సమయం వస్తున్నది.




'అయిందికాని...ఇదే ఒకటేసారి, ఆఖరుసారీను ...నేను ఒట్టువేసి చెబుతాను. 'రారా' అన్నారాయన కేసికో చలనంగాను, ప్రార్థనగాను.

ఆయన ఒట్టుకు నాచేతిని లాక్కుని చేతిలో చేయివేశారు. అమ్మా, నాలో అకస్మాత్తుగా మైకం క్రమ్మిందిగాని దైవబలంవల్ల నేమో తట్టుకోగలిగాను. ఇలాంటి అపవిత్రమైన శరీరం ఆయన పాలు కావటానికి అంగీకరిస్తానా? నేను దూరంగా పోయాను. దేనితో శక్తిహీనత, బలహీనత నన్నావరించింది. నేను పరుపుమీద వాలిపోయాను. కాని నేను కళ్ళతో భర్త పరాయి స్త్రీతో వ్యభిచరించబోతున్నప్పుడు సామాన్యమైన భార్య చూసే చూపులను చూస్తూనే ఉన్నాను.

'మిమ్మల్ని చూసినప్పటినుంచి...ఒక్కసారి ...'ఆయనమాటలమధ్య అంత అగండవచ్చే అన్ని మాటల్ని ఉచ్చరించటానికీ, చెప్పటానికీ సిగ్గుతో వదిలివేశారు. నన్ను చూసినప్పటినుంచి...ఆయనకు నామీద...ప్రాణాల్ని ఒడ్డగల అపేక్షట! నిజమా! అయితే రెండేళ్ళపూర్వం ఎక్కడున్నారు ఈయన? అప్పుడు వచ్చి ఈ ముక్క అంటే ప్రేమలోనూ, కామంలోనూ ఈయనలో ఐక్యమైపోయి ఉండేదాన్నే! ఇప్పుడెలాగు? ఈ అపవిత్రమైన శరీరాన్ని ఈయనపరం ఎలా చేస్తాను? అనుకున్నాను నేను.

ఆయన చేతిని నేను నగ్నంగా నా గుండెలకు గట్టిగా అదుముకున్నట్లూ, అప్పుడాయన తనచేతిని స్థిరంగా ఉంచలేకపోయినట్లూ నేను దూరంగా పరుపుమీద వాలిపోగా నాకో తలంపు ఆ క్షణాన కలిగింది. నా శరీరాన్నీ, వికృతాలనైన నన్నూ, నాబలహీనమైన ప్రకృతినీ మరి నేనే నమ్మలేక ఆ తలంపుకి నేను నిలువునా నివ్వెరబోయాను. ఆ తరువాత చకచకా నాకళ్ళవెంట నీరుకారసాగింది ...అవును! నా హృదయమే కరిగి నాకు తెలీకుండాను, చెప్పకుండాను తనను ఆయనకు ఇచ్చివేసుకుంది; అర్పణం చేసివేసుకుంది—నన్ను, నాకు వయసు రాగానే ఈయనేమిటి? ఒక్క క్షీరసాగరం తప్ప కొంచం జ్ఞానం, అంతరాత్మ గల మనిషి ఎవరు వివాహం చేసుకున్నా వారిని నా ప్రేమలోనూ, కామంలోనూ—ముఖ్యంగా సేవలోనూ ముంచివెత్తి ఉండనా? వారికి తోడు నీడగా, ఉండి ఉండనా? మరీ ఈయనే ఐతే, ఇంత చక్కని హృదయం, ఆత్మ, శరీరం గల

మనిషే ఐతే అసలు ఐక్యమే కానా? అను కున్నాను నేను ఆ క్షణాన.

నన్ను నగ్నంగా నేను ఊహించుకుని తలచిన ఈ తలంపుల ఛాయలు నాముఖంలో చిత్రంగాను, తెల్లగాను ప్రతిఫలించాయి అమిత విడ్డూరంగా. ఎదురగా ఉన్న పెద్ద నిలువుటద్దంలో ఆక్షణాన నాముఖాన్ని చూసి నేనే నివ్వెరబోయాను. మరి ఇక ఆయన ఉద్రేకపోవటంలో వింతేముంది?... కాని నేను 'వద్దు' అన్నాను - అయిష్టతను తేలికగా నటిస్తూ ఖచ్చితంగా-అప్రయత్నంగా 'వచ్చే జన్మైన' అన్న నాదం - నా హృదయనినాదం ... నాకు తెలీకుండానే బయటికి వెలువడింది. ఆయన ఉన్నట్టుండి చప్పున నాకు దగ్గరికి వచ్చినవారు కాస్త కొంచం ఎడంగా కూర్చుని నవ్వుతూ ఇలా అన్నారు:- 'ఏతల్లి కన్నది ఇంత చక్కని హృదయం, ఆత్మ, శరీరం గల మిమ్మల్ని?


చిత్రం! చిత్రంకాదా! సరిగా ఆయన్ని గురించి, నేననుకున్నమాటా ఇదే! 'మీరేమీ అభ్యంతరం చెప్పబోకండి. నాకళ్ళకు వారెంతో గొప్పవారుగా కనిపిస్తున్నారు. ఒక్కసారి చేతులు జోడించి నమస్కరించి వారితో మాట్లాడుతాను' అన్నారట ఆయన క్షీరసాగరంతో. చాలు! ఆమాట చాలు! నాజీవితానికి ఆమాట నిజంగా బంగారపు ఆభరణాలు, మాలలు విలువ- అవ్వేమిటి? ఆయన ఆమాటనూ, మా ఇద్దరి సంభాషణనూ తలుచుకుంటూనే నేను నిజంగా రోజుల్ని గడుపుతున్నాను - గడప గలుగుతున్నాను.- ఆయన ప్రశ్నకు జవాబుగా అమ్మ తలపునకు వచ్చింది గనుక నవ్వలేక నేను ఇలా బదులు చెప్పాను:- 'ఇప్పుడు నాకు ఇరవైరెండేళ్లు! మరి నేను వృత్తిని ప్రారంభించి రెండేళ్లు గడిచినై. అంటే నాకు ఇరవైఏళ్లు వచ్చేవరకూ అమ్మ జీవించే ఉన్నది. మరి ఇక అమ్మ విషయానికి వస్తే ఆమెకు నామీదఉన్న ప్రేమ నిజంగా ఎన్నతగినదే! కాని నేనామెకు కనీసం కృతజ్ఞతనైనా కనబర్చలేదు. మొదట పెళ్ళి విషయంలో ఆమె మనస్సును నేను కష్టపెట్టాను. ఆమె నన్ను క్షీరసాగరాన్ని పెళ్ళాడమన్నది. 'క్షీరసాగరం నీకోసం తనవాళ్ళందరికీ దూరమైనాడు. అతని తండ్రితో తెగతెంపులు చేసుకుని అతను బోలెడు డబ్బూ దస్కమూ చదువు సంధ్యలూ - వీటితో నిన్ను పెళ్ళిచేసుకుందామని ముచ్చటపడుతున్నాడు. నువ్వు అతనిలో ఏ లోపాన్ని చూసి ఈ పెళ్ళికి అభ్యంతరం చెబుతున్నావో నాకర్థం కావటం లేదే' అన్నది మా అమ్మ కొంచం విసుగుతో. నిజానికి ఆమె జీవితంలో ఆమె కోరింది అదొక్కటే కోరిక నన్ను. అదీ నా కళలాన్ని యోచించి నిజంగా ఆమె క్షీరసాగరంమీద పెట్టుకున్న ఆశలు ఆమె అనుకున్నదానికంటె ఎంతో ఎక్కువగానే నా శ్రేయస్సుకు ఉపయోగించాయి. క్షీరసాగరం పెద్ద ఆశయాలు కలవాడు కూడాను. అతను ఎంత చక్కగా వీణె వాయిస్తున్నాడో గమనించారా! 'కోరిన తిండి తిని సుఖపడుతున్న వాళ్ళందరూ సిగ్గుతో తలలు వంచుకోవాలి - బ్రతకటానికి మామూలు తిండైనా లేని లక్షలమంది ప్రజలను చూసి ఎంతమంది కూటికీ గుడ్డకూ చాలక బ్రతకటంలేదు? ధనవంతుడైన ఓ వ్యక్తి సానుభూతిగా తన భవిష్యత్తు విషయమై కొంచం అట్టేపెట్టుకుని మిగతా తన ఆస్తిపాస్తుల్ని బీద సాదల పరం చెయ్యరాదా! దేశంలో అన్నంలేక అలమటించే సరైన మనిషి ఒక్కడున్నా - ఈ విందులు, సినీమాలు, యాత్రలు, రచనలు, చిత్రకళ, సంగీతం—అంతా నా దృష్టి మానవత్వంలేని మనుష్యుల సృష్టి' అని అతను తరచుగా అంటూ

.... అసలు కారణం ....



"పాపాయీ; ఇందాక అరుగుమీదనుంచి పడ్డావు గదా, మరి ఏడవలేదేం?"

"నువ్వు చూడలేదనుకున్నానే!!"




ఏ బ్రాండో కూడా చెప్పండి

**ఖచితంగా**
**షాలిమార్ రంగులని చెప్పండి**

ఎక్కడెక్కడ యే యే రంగులు వేయాలో మాత్రం
ఆలోచించి చెప్పి, నమ్మకమైనవి యే రకం
రంగులో చెప్పకపోతే, ఆ ప్రయాసంతా వృథా!
షాలిమార్ పెయింట్లు - అలంకారోప
యోగానికిన్నీ రక్షణోపయోగానికిన్నీ ఎన్ని
రకాలలో కావాలో అన్ని రకాలలోను వున్నవి.

SHALIMAR PAINT

**SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., LTD.,**
**POST BOX 136, MADRAS.**

*STOCKISTS*: **SRIPADA NARASIMHAM BROS.**

**COCANADA—VIZAGAPATAM—VIZIANAGARAM**
**BEZWADA—RAJAHMUNDRY**

SPK 24 TG

ఉంటాడు. అతను కేవలం ఇలా కబుర్లుచెప్పే మనిషి కాదు. అతనిదగ్గర ఇప్పుడు కి రాగిదమ్మిడీ కూడా లేదు. కేవలం పట్టుదలకు, — నాకే కారణం తెలీని పట్టుదలకు — అతనిదగ్గర ఇంతవరకు ఒక్కకానీ స్వీకరించకపోలేమాత్రమేమిటి? అతనిని వివాహం చేసుకోకుండా, ఇలా చెడిపోయి బ్రతకటానికి కేవలం ఒక్కటే కారణం — ఇప్పటికి, ఈనాటికిగాని నాకే తెలీని కారణం, అర్థంకాని కారణం — ఒక్కటే ఉండివుంటుంది. అదేమిటంటే... అదేమిటంటే... మిమ్మల్ని...... ఎలా చూడగలుగుతాను? క్షీరసాగరంతో నాకు వివాహం వి ఉంటే... చూసినా... మిమ్మల్ని చూసినా... ఎలా ఇలా పిచ్చిగా ప్రేమించగలుగుతాను?... వెర్రిగా ఆశించగలుగుతాను?... ఆఁ ఎగతాళిలెండి... తరువాత కొద్దిరోజులకే మా అమ్మ చనిపోయింది. నేనామె పోయినప్పుడు ఇంట్లోకూడా లేను. ఈ పాపిష్టురాలు — ఒక రోగిని అనారోగ్యంతో ఉన్న మనిషిని సానుభూతితో చూసి సేవచేయలేకపోగా అసహ్యించుకున్నే ఈ పాపిష్టురాలు— ఆమెను తలచటానికే నిజంగా భయపడుతున్నదంటే నమ్మండి. ఏవిధమైన అభిమానాన్నిగాని, అపేక్షనుగాని కనబర్చక ఆమెను తృణీకరించటమే కాదు,— ఆమెను బయటపెట్టిన తరువాత ఇంటికి వచ్చిన నాకు ఏ రక్తస్పర్శా నా హృదయాన్ని ద్రవింపచేయటానికి సహాయపడలేదు. నాకు కళాశాలలో చదివిన నా స్నేహితురాలు మొన్ననే నాకు చెప్పిన కథ గుర్తుకు వస్తున్నది ఎంతో విపులంగా. ఆదన్నది:— 'నా కళాశాల జీవితమప్పటి నా అభిప్రాయాలు, విశ్వాసాలు ఎంత నీచమైనవో నీకు తెలీదు. నేను ఎంతో ఆరాధించి ప్రేమించిన మనుష్యులు నన్ను ఎంతో తక్కువగా చూసి నిరాదరణ చేశారు. ప్రేమ! నేను నీచపు అభిప్రాయాలతో శరీరపు అందాన్ని, సుఖాన్ని — వీటినే ఆశయంగా పెట్టుకుని వైభవ కలల్ని, వైభవ మనుష్యుల్ని గురించి కన్నాను. నేను నలుగురైదుగురినైనా ప్రేమించాను ఈ తరహాన. దరిద్రపు ప్రేమ! నేను నా తల్లి ప్రేమహృదయాన్ని ఒక్కసారైనా గుర్తించానా ఆకాలంలో. నేను కళాశాలలో చదువుతూ ప్రేమించి ఆరాధించిన మనుష్యులు తమ ధన ధాన్యాల్ని, చదువుసంధ్యల్ని చూసి నన్ను తమ సుఖానికి ఒకవస్తువుగా, ఒకసారి అనుభవించి అవతల పారేద్దామనే నీచమైన తలంపుతో నావంక చూశారని నాకేం తెలుసు? ఎంత అజ్ఞానం, స్వార్థం, చెడుఉండి అంతరంగిక పవిత్రతలేని పైకి అందంగా కనబడే మనుష్యులలోనూ, తమ ధనధాన్యాల్ని, చదువు సంధ్యల్ని చూసి ఇతరుల్ని హీనంగా తక్కువవాళ్ళుగా తాము అధికులమైనట్లు చూసి సంచరించేవాళ్ళల్లోనూ! వీళ్ళు వీళ్ళ జన్మలో ఒక మేలుచేసి జనులకు చూపగలరా?' నా స్నేహితురాలు నాతో అన్నమాటలివి. ఇక నా మాటకువస్తే నేను ఒక్కటేమాట అంటాను. 'చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుని ఏం లాభం' అని నేనంటాను... ఈ జగత్తులో ఒక్క క్షీరసాగరమే నాకు అండ. ఒక్కమాటలో చెప్పాలంటే అతను నాకు చేస్తున్న సహాయాలకు ఎన్నో జన్మలకుగాని అతని ఋణాన్ని నేను తీర్చలేను.'

ఆయన చప్పున లేస్తూ 'ఇదిగో, మీకు చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. నేను మీ ప్రేమకు

## అనుభవం



మొదటి చుట్టం:—ఏమండీ మీరు పిల్లల్ని బాగా మచ్చికచేస్తారే?

రెండవ చుట్టం:—ఆవిడకేమమ్మా, ఇంటాయనను, మరుదుల్ని, ఆడబడుచుల్ని, అత్తమామల్ని మచ్చికచేసుకవచ్చిన అనుభవం అంతా ఏమౌతుంది?

* ఆనందవాణి

నిజంగా అన్నరు. ఐతే ఒకటిమాత్రం పూర్తిగా నిజం. నేను మీతో గడిపిన ఈ మధుర శరద్రాత్రినీ, మీ మాటల్నీ, ముఖ్యంగా మిమ్మల్నీ ఈ జన్మలో మరువలేను. మీ మాటలు నాకెంతో విజ్ఞానవంతంగా కూడా కనిపిస్తున్నై. మరయితే... నేను వెళ్తాను మాలా' అన్నారు.

నా హృదయం ఒక్కసారిగా దుర్బలమైపోయింది. ఆయన చేతిని ఉండీ ఉండని జ్ఞానదశలో ...గట్టిగా గుండెలకు అదుముకుని 'శ్రీ...ని...వా...సూ' అందామనుకున్నాను. మరి కేవలం ఈ తలంపుకే నా ఒడలు పులకరించినా... తేరుకో గలిగాను. మరి దైవబలంవల్లనేమో ఆయన్ని అపవిత్రం చెయ్యలేదు.

నాకీ వృత్తిమీద మొదటినుంచీ అసహ్యమేను. కాని క్షీరసాగరం డబ్బు ముట్టటం ఇష్టంలేక - ఆయన్ని చూసి జీవితాన్నంతా వేదనతో గడిపి వేయటానికే నేమా - లేకపోతే క్షీరసాగరాన్ని వివాహం చేసుకోకుండా నేను ఇలా చెడి బ్రతికటానికి కారణం నాకర్థంకాదు - నేను ఈవృత్తి చేయక తప్పిందికాదు. నిజానికి నాకోసం సమస్తమూ త్యాగంచేసిన క్షీరసాగరంపై నాకు ఆయనపై కలిగిన మమకారంలాంటి మమకారం కలగకపోవటమూ, శూన్యహస్తాలతో వచ్చిన ఆయన్ని రోజుకొక్కసారైనా చూడనిదే నేను బ్రతకలేకపోవటమూ - రెండూ ఎంత విచిత్రమైనవిషయాలు! ఇప్పుడు ఆర్థికసమస్య మరిలేదు. ధనానికి లోటు లేదు. నాజీవితమూ, క్షీరసాగరం జీవితమూ ఏదోవిధంగా గడవకపోవు. పూర్వం, అజ్ఞానంలో క్షీరసాగరంవద్దనుంచి ఒక్కకానీ స్వీకరించటానికి నేనెంత అయిష్టాన్ని కనబర్చానో - క్షీరసాగరం అప్పటినుంచీ ఇప్పటివరకూ నావద్దనుంచి ఒక్క కానీ స్వీకరించటానికి అంతే ఇష్టతను కనబరుస్తున్నాడు. అతను వీణ వాయిస్తూఉంటే నేను పాటపాడుతూ నాట్యంచేసిన రోజున అతని కళ్ళు మిలమిలా మెరిసిపోతాయి...మరి నేను దేనికో నాకే తెలీని, అర్థంగాని తలంపులతో నా చావు కోసం నిరీక్షిస్తున్నాను. ఈలోపల నా ఆత్మసంతృప్తికి, రక్తం ఒక్కసారే కళ్ళల్లోనుంచీ, పెదవుల్లోనుంచీ లోపలికి క్షీణించిపోకుండా ఉండ

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

# 1583

చందాదారులు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికివ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను. లేనిచో మాకు ఆ జాబులు చేరడంలో ఆలస్యం జరగవచ్చు.

—మేనేజరు

టానికి...ఆయన్ని ప్రతిరోజూ ఒక్కసారి... మరి ఇక నేను మీకు కథ చెప్పలేను. చెప్పలేని కారణమా ?...అదుగో ... ఆయనే ... కళాశాలకు పోవటానికి ఇటు వస్తున్నారు. ఆయనే... నేను వెయ్యిదేవుళ్ళకు ఎప్పుడూ... నేను జీవించి ఉన్నంతవరకూ ప్రతిక్షణం...వచ్చేజన్మాన నన్ను ...స్త్రీనిగానే జన్మింపచేయాలనీ...నాకుఆయనే భర్తగావాలనీ కోరుకునే ఆయన...నాకునన్నును ఒక్కక్షణంలో తనవైపుకి తిప్పుకున్న ఆయన ...నిత్యం ఆయన శ్రేయస్సుకూ, కుశలానికీ నేను దేవుడికి మొక్కులు మొక్కుకునే ఆయన... ఆయనే...ఆ కళ్ళు, నుదురు, పెదవులు...ఆయనే ...ఎలాపోతున్నారో...మరి ఎలా పోతున్నారో ...అప్పుడే కనుచూపును దాటిపోతున్నారే... అప్పుడే కనుచూపును దాటిపోతున్నారే...... ఆయనే...ఆయనే...ఆయనే...

---

భార్య:—(సినిమా చూస్తూ) ఏమండీ మీరెప్పుడు నన్ను ఆ సినిమాలోలాగా ప్రేమించరేం?

భర్త:— వాడట్లా ప్రేమించేటందుకెంత యిస్తారో తెలుసా ?

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras.
and published by V. KALIDAS, at 12 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors : Andra Seshagiri Rao B.A. Mudda Viswanadham